ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 30.01.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఈరోజు అఖిలపక్ష సమావేశం జరుగుతోంది.
2. జాతీయ కీలక ఖనిజాల మిషన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడం ప్రశంసనీయమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
3. మహాత్మా గాంధీ 77వ వర్ధంతి, అమరవీరుల దినోత్సవం సందర్భంగా దేశం యావత్తు ఈరోజు మహాత్మా గాంధీ కి నివాళులు అర్పిస్తోంది.
4. ఇజ్రాయెల్, గాజా మధ్య యుద్ధ వాతావరణాన్ని తగ్గించే లక్ష్యంతో కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా ఈరోజు మూడవసారి పరస్పరం ఖైదీల మార్పిడి ప్రక్రియను ఇరు దేశాలు కొనసాగిస్తున్నాయి.

---------------------------

## DAY GOVT-ALL PARTY MEETING

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందు ఢిల్లీలో ఈరోజు అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా,

పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్, గౌరవ్ గొగోయ్, టీఎంసీ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్, బీజేడీ ఎంపీ సస్మిత్ పాత్ర, డీఎంకే ఎంపీ టి.ఆర్. బాలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని కోరనుంది.

**NSD**

-----------------------------

**PM CABINET DECISION**

జాతీయ కీలక ఖనిజాల మిషన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడం ప్రశంసనీయమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ నిర్ణయం వల్ల భారతీయ సాంకేతిక పరిజ్ఞానం, ఇంధనం, రక్షణ, ఇతర కీలక పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. జాతీయ కీలక ఖనిజాల మిషన్ పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇథనాల్ ధరల సవరణకు సంబంధించి మెరుగుదల సాధించవచ్చన్నారు. కాగా నిన్న ప్రభుత్వం 34 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో చేపట్టే జాతీయ కీలక ఖనిజాల మిషన్ కు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

**NSD**

--------------------------------

**JPC**

వక్ఫ్ సవరణ బిల్లు 2024 పై పార్లమెంట్ సంయుక్త సంఘం ఈరోజు లోక్సభ స్పీకర్ ఓం బిర్లాకు నివేదికను సమర్పించనుంది. ఈ కమిటీ నిన్న వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024పై ముసాయిదా నివేదికను ఆమోదించింది. కాగా, 31 మంది సభ్యులు గల

ఈ పానెల్ కు జగదాంబిక పాల్ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఈ బిల్లుకి సంబంధించిన 14 క్లాజుల్లో కమిషన్ సవరణలు చేసిందని పాల్ తెలిపారు. గత ఆరు నెలలుగా ఈ బిల్లుపై సవివరమైన చర్చలు జరిపినట్లు కూడా ఆయన తెలిపారు.

**NSD**

------------------------

**GANDHI- SARVA-DHARMA PRAYER**

మహాత్మా గాంధీ 77వ వర్ధంతి, అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఈరోజు ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఈ ఉదయం న్యూఢిల్లీలోని గాంధీ సమాధి, రాజ్‌ఘాట్ వద్ద సర్వ-ధర్మ ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం జనవరి 30వ తేదీన, భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి మార్గదర్శకమైన మహాత్మా గాంధీని దేశం స్మరించుకుంటుంది. ఈ రోజును అమరవీరుల దినోత్సవంగా కూడా పాటిస్తారు.

**NSD**

--------------------

**PM MAHATMA GANDHI**

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోద ఆయనకు నివాళులర్పించారు. దేశ నిర్మాణంలో మహాత్మా గాంధీ ఆశయాలు ప్రజలను ప్రోత్సహిస్తాయని సామాజిక మాధ్యమ పోస్టులో నరేంద్రమోదీ పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తూ ప్రధానమంత్రి... వారు చేసిన త్యాగాలను, సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

**NSD**

------------------------

**PRESIDENT- BEATING RETREAT**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా నిన్న న్యూఢిల్లీలోని విజయ్ చౌక్‌లో జరిగిన బీటింగ్ రిట్రీట్ కార్యక్రమంలో అన్ని బ్యాండ్ల సంగీత వాయిద్యాల పనితీరును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. 75 ఏళ్ల రాజ్యాంగం, ఏక్ పేడ్ మాకే నామ్ తో పాటు చక్రవ్యూహ్, మకరవ్యూహ్ యుద్ధ నిర్మాణాలు ఆకట్టుకునేలా ఉన్నాయని రాష్ట్రపతి సోషల్ మీడియా పోస్ట్ లో తెలిపారు. సాయుధ బలగాల పరాక్రమానికి, త్యాగానికి నివాళులు అర్పించే ఈ ఆకర్షణీయమైన ప్రదర్శనలు భారతదేశ విభిన్న సంస్కృతిని చాటి చెప్పాయని రాష్ట్రపతి అన్నారు.

**NSD**

---------------------------

## ISRAEL-HAMAS EXCHANGE PRISONER

ఇజ్రాయెల్, గాజా మధ్య యుద్ధ వాతావరణాన్ని తగ్గించే లక్ష్యంతో కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా ఈరోజు మూడవసారి పరస్పరం ఖైదీల మార్పిడిని నిర్వహించనున్నాయి. ఈ మార్పిడిలో గాజాలో ఉన్న ఐదుగురు థాయ్ జాతీయులతో పాటు ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం గుర్తించిన ముగ్గురు ఇజ్రాయెలీ బందీలను విడుదల చేస్తుంది. వచ్చే వారంలో నాల్గవసారి ఖైదీల మార్పిడి చేయాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుండి అమలులోకి వచ్చిన కాల్పుల విరమణ, హమాస్ అక్టోబర్ 7, 2023 దాడి సమయంలో పట్టుకున్న ఇజ్రాయెలీ బందీలను విడుదల చేయడంపై

ఆధారపడి ఉంటుంది. ప్రతిగా, ఇజ్రాయెల్ నిర్బంధంలో ఉన్న 1,900 మంది పాలస్తీనియన్లను విడుదల చేయడానికి ఇజ్రాయెల్ అంగీకరించింది.

**NSD**

-------------------------------

## MAHAKUMBH -CS DGP VISIT

ప్రయోగ్ రాజ్ లోని మహా కుంభ మేళాలో నిన్న సంగం ఘాట్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన నేపధ్యంలో భద్రతా ఏర్పాట్లను సమీక్షించేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి ఈరోజు ప్రయోగ్ రాజ్ ను సందర్శిస్తారు. కాగా, ఈ ఘటనలో 30 మంది భక్తులు మరణించగా, 60 మంది గాయపడ్డారు. గాయపడిన భక్తులు స్థానిక వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్నారు. కాగా, మేళా ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేసినట్లు మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. ఈ మేరకు ఈ ఘటనపై దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధాన కార్యదర్శి, డిజీపి లను ఆదేశించారు. కాగా, నిన్న సంగం సమీపంలో అఖాడా మార్గంలో ఈ విషాద దుర్ఘటన చోటు చేసుకుంది.

**NSD**

-----------------------------

## US-PLANE

64 మంది ప్రయాణీకులతో వెళ్తున్న అమెరికా విమానం ఒకటి వాషింగ్టన్, డిసి వెలుపల రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో అమెరికా ఆర్మీ బ్లాక్ హాక్ హెలికాప్టర్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో జరిగిన ప్రాణ నష్టం గురించి ఇంత వరకు ఎటువంటి సమాచారం అందలేదు, కాగా, దుర్ఘటన జరిగిన ప్రాంతంలో సహాయక

చర్యలు కొనసాగుతున్నాయి.

**NSD**

-------------------------

**IMD-WEATHER**

రాబోయే 3-4 రోజుల్లో జమ్మూ-కశ్మీర్, లడఖ్-గిల్గిత్-బాల్టిస్తాన్-ముజఫరాబాద్‌లలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు, హిమపాతం కురవవచ్చని భారత వాతావరణ శాఖ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో శనివారం వరకు ఇదే పరిస్థితి ఉంటుందని అంచనా వేసింది. రానున్న 5 రోజుల్లో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, విదర్భ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా పేర్కొంది. ఈశాన్య అస్సాం మీదుగా తుఫాను ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. దీని ప్రభావంతో అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయలో శనివారం వరకు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఫిబ్రవరి 1 వరకు ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా తీరప్రాంతం, ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కింలోని కొన్ని ప్రాంతాలలో రాత్రి వేళల్లో దట్టమైన పొగమంచు పరిస్థితులు కొనసాగుతాయని IMD తెలిపింది.

**NSD**

------------------------------

**CRICKET**

పుణెలో రేపు ఇంగ్లాండ్, భారత్ జట్ల మధ్య టీ20లో భాగంగా నాలుగో మ్యాచ్ జరుగుతుంది. రాత్రి 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. గుజరాత్‌లోని

రాజ్‌కోట్‌లో నిరంజన్ షా స్టేడియంలో మంగళవారం నాడు జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఇంగ్లండ్ 26 పరుగుల తేడాతో భారత్‌పై విజయం సాధించింది.

ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, రేపు కౌలాలంపూర్‌లోని బయుమాస్ ఓవల్‌లో జరిగే సెమీఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ ఉదయం 10:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. మరోవైపు, దక్షిణాఫ్రికా తమ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో తలపడుతుంది.

**NSD**

------------------------------

**SANT** **DP-I**

**30.01.2025**

**DAY GOVT-ALL PARTY MEETING**

The all-party meeting ahead of the budget session of the Parliament is underway in New Delhi today. Defence Minister Rajnath Singh, Health Minister JP Nadda, Parliamentary Affairs Minister Kiren Rijiju, Congress MP Jairam Ramesh and Gaurav Gogoi, TMC MP Sudip Bandyopadhyay, Samajwadi Party MP Ram Gopal Yadav, BJD MP Sasmit Patra, and DMK MP T.R. Baalu, among others, are in attendance at the meeting. During the meeting, the government will seek cooperation from all political partiesto ensure the smooth functioning of the Parliament session.

<><><>SUMIT/1156

**PM CABINET'S DECISION**

Prime Minister Narendra Modi has termed a major step towards self-

reliance in critical minerals to decisions taken by the Union Cabinet yesterday. In a social media post, the Prime Minister said that the Union Cabinet's decision on the National Critical Mineral Mission will encourage India's high-tech, clean energy, defence and other key industries. He added that the decision relating to revised ethanol procurement price will help boost ethanol production and blending targets. Yesterday, the government approved the National Critical Mineral Mission with an outlay of more than 34 thousand crore rupees. The government has also approved the price for ethanol procurement from sugarcane feedstock.

**<><><>**

**PARAS MP-I 30.01.2025**

**PRESIDENT- BEATING RETREAT**

President Droupadi Murmu has lauded the performance of all bands who played iconic tunes during the Beating Retreat ceremony at the historic Vijay Chowk in New Delhi yesterday, marking the culmination of 76th Republic Day celebrations. In a social media post, the President said that all bands' formations were impressive included battle formations of Chakra Vyuh and Makar Vyuh, along with the themes of 75 years of the Constitution and Ek Ped Maa ke Naam. The President added that this captivating display of India's diverse culture paid tributes to the valour and sacrifice of the Armed Forces.

**<><>RAHISUDDIEN/0813**

**PARAS MP-I 30.01.2025**

**GANDHI- SARVA-DHARMA PRAYER**

The Nation is paying homage to Mahatma Gandhi on his 77th Death Anniversary and Martyr's Day Ceremony today. On this occasion, a Sarva-Dharma Prarthana will be held at Gandhi Samadhi, Rajghat in New Delhi this morning. Every year on 30th January, the nation honours the life and legacy of Mahatma Gandhi, who was the guiding light of India's struggle for independence. This day is also observed as Martyrs' Day or Shaheed Diwas, which marks a moment of reflection on the profound sacrifices made in the pursuit of freedom.

**<><>RAHISUDDIEN/0725**

**JPC**

The Joint Committee of Parliament on the Waqf (Amendment) Bill, 2024 will submit its report to Lok Sabha Speaker Om Birla today. Talking to media in New Delhi yesterday, Chairman of the 31 member panel,

Jagdambika Pal, gave this information. The committee adopted a draft report on the Waqf (Amendment) Bill, 2024 yesterday. Mr. Pal said, the Committee has adopted amendments on 14 clauses related to the Bill. He highlighted that there were detailed deliberations on the bill in the last six months.

**<><><>**

**MAHAKUMBH**

Uttar Pradesh Chief Secretary and Director General of Police will visit Prayagraj today to review the security arrangements in Mahakumbh after the stampede incident which took place at Sangam Ghat yesterday. Thirty devotees had lost their lives and 60 others were injured in the incident. The injured devotees are currently undergoing treatment at the local medical College. Uttar Pradesh Chief Minister Yogi Adityanath has directed Chief Secretary and DGP to assess the situation and submit the report in this regard. Chief Minister has also ordered Judicial Inquiry and formed a three Member judicial Commission.

**<><><>**

Prime Minister Narendra Modi has paid tributes to Mahatma Gandhi on his Death Anniversary today. In a social media post, Mr. Modi said that Mahatma Gandhi's ideals motivate countrymen to build a developed India. The Prime Minister also paid tributes to all those martyred for the nation and recalled their service as well as sacrifices.

**<><><>**

**US-PLANE**

In US, a passenger aircraft carrying 64 people collided midair with a US Army Black Hawk helicopter near Reagan National Airport outside of Washington, DC, as it approached the runway, according to the Federal Aviation Administration and defense officials. There are no confirmed casualties at this time, according to the Metropolitan Police Department. A massive emergency response is underway in Potomac River, where the passenger plane and helicopter collided. More Details Are waited...

**PARAS** **MP-I**

**30.01.2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast light to moderate rainfall and snowfall activity over Jammu-Kashmir, Ladakh-Gilgit-Baltistan-Muzaffarabad during the next 3-4 days. The similar condition is

expected in Himachal Pradesh and Uttarakhand till Saturday. The IMD said that light to moderate rainfall is very likely over Punjab, Haryana, Uttar Pradesh, Rajasthan, Vidarbha, Madhya Pradesh and Chhattisgarh during the next 5 days.

The weather agency said that a cyclonic circulation lies over northeast Assam in lower tropospheric levels. Under its influence, light to moderate rainfall is very likely over Arunachal Pradesh, Assam and Meghalaya till Saturday.

IMD has also said that dense to very dense fog conditions in night hours will continue in some parts of Uttar Pradesh, West Bengal, coastal Odisha, Sub-Himalayan West Bengal and Sikkim till 1st February. Meanwhile, some parts of the National Capital region witnessed a thin layer of fog this morning.

**<><>RAHISUDDIEN/0728**

**PARAS MP-II**

**30.01.2025**

**CRICKET**

In Men's cricket, India will face England in the fourth T20 International match at Maharashtra Cricket Association Stadium in Pune, tomorrow. The match is scheduled to begin at 7 pm.

In the third T20 International match, England defeated India by 26 runs at Niranjan Shah Stadium in Rajkot, Gujarat on Tuesday. Despite this loss, the Suryakumar Yadav-led Indian side still leads the five-match series 2-1.

In the ICC Under-19 Women's T20 World Cup, defending champions India will face England in their semifinal match at Bayuemas Oval in Kuala Lumpur tomorrow. The match is scheduled to start at 10:30 AM IST.

On the other hand, South Africa will take on Australia in their semi-final match, which is scheduled to start at 12:00 PM IST at the same venue.

The winners of both semi-finals will then meet in the final on Sunday.

India and South Africa topped their respective groups without a loss, with India winning all their four matches in Group 1 and getting eight points, whereas South Africa won three matches and one ended in a no-result, giving them seven points.

On the other hand Australia ended in second place in Group 1 with three wins and a loss, giving them six points, while England ended at number two with two wins and two no results, giving them six points.

<><><>**MAYUR/NET/0806**

**SANT : SAPNA DP-II 30.01.2025**

Israel and Hamas are poised to conduct their third hostage-prisoner exchange today, as part of an ongoing ceasefire agreement aimed at de-escalating the Gaza conflict. The exchange will see the release of three Israeli captives identified by Prime Minister Benjamin Netanyahu’s office alongside five Thai nationals held in Gaza. A fourth exchange is reportedly scheduled for the coming weekend.

The ceasefire, which came into effect on January 19, is contingent upon the release of Israeli hostages taken during Hamas’s October 7, 2023, attack. In return, Israel has agreed to release 1,900 individuals, predominantly Palestinians, currently held in Israeli custody. The agreement marks a significant step toward reducing tensions in the region.

**<>VINOD KUMAR/DUBAI/MAIL/1041 HRS**